జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 6-12-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 185 పేజీలు: 8 వెల : రూ.7

* కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారుల సహకారం తీసుకుంటా * సుడా చైర్మన్ రవికుమార్
* అట్టహాసంగా కొరికాన ప్రమాణ స్వీకారం * నగరంలో కూటమి నేతల భారీ ర్యాలీ *తరలివచ్చిన జన సైనికులు

# సుడాను.. అభివృద్ధి చేస్తా



**శ్రీకాకుళం, డిసెంబర్ 5 (వార్త):** అందరి సహకారంతో శ్రీకాకుళం పట్టణ అభివృద్ధి సంస్థ(సుడా)ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొరికాన రవి



కుమార్ వెల్లడించారు. శ్రీకాకుళం పట్టణ అభివృద్ధి సంస్థ (సుడా) అధ్యక్షులుగా కొరికాన రవి కుమార్‌చే గురువారం సుడా కార్యదర్శి ఎం.విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుడా చైర్మన్‌గా తనను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సుడాను అత్యంత పారదర్శకంగా తీర్చిదిద్దుతానన్నారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిల్లా ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సుడాను అభివృద్ధి పథంలో నడుపుతానన్నారు. పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ సుడా చైర్మన్ రవి కుమార్‌పై సుడాను అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు ఉంచారన్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం అన్ని సమానంగా అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో సుడా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సుడా తరఫున శ్రీకాకుళం జిల్లాలో లే అవుట్లు వేయాలని కోరారు. పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ మాట్లాడుతూ సుడాను విజయ పథంలో నడిపించాలని, శాఖ నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి శాసన సభ్యులు మామిడి గోవిందరావు, గొండు శంకర్, నిమ్మక జయకృష్ణ, పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, మార్క్ ఫెడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నెపు రామకృష్ణంనాయుడు, కళింగ కార్పొరేషన్ సభ్యులు రవి బాబ్జీ, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, డిసిసిబి మాజీ అధ్యక్షుడు డోల జగన్మోహన్, సుడా ఏపీవో కృష్ణ, జనసేన నాయకురాలు కొరికార భవాని, ఇతర ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





5లో

## ఫస్ట్ క్లాస్ సమాధానాలు

* పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పౌర విమానయాన శాఖపై ప్రశ్నోత్తరాలు
* కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి సమాధానాలపై స్పీకర్ ప్రశంసలు
* సూటిగా, సుత్తి లేకుండా సమాధానాలు ఇస్తున్నారంటూ అభినందన
* తొలి వరుసలో కూర్చుని, తొలిసారి క్వశ్చన్ అవర్‌ను ఎదుర్కొన్న మంత్రి

## జనంలోకి.. జగన్



5లో

* జనవరి నుంచి ఇచ్ఛాపురం నుంచి శ్రీకారం * పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు రోజులు * అక్రమ కేసులకు అధైర్య పడవద్దు * ప్రతి కార్యకర్తకు పార్టీ, తాను అండగా ఉంటాం * వైసీపీ శ్రీకాకుళం నేతలతో అధ్యక్షుని సమావేశం * శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన జగన్మోహన్ రెడ్డి * జగన్ భేటీలో ధర్మానతో పాటు మరికొందరు డుమ్మా



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## శాసనపురిని పరామర్శించిన శిరీష



**పలాస, డిసెంబర్ 5(వార్త):** పలాస–కాశీబుగ్గకు చెందిన వ్యాపారవేత్త , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ శాసనపురి మురళీకృష్ణ సోదరుడు శ్రీనివాసరావు ఇటీవల హఠాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిరీష గురువారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి మనోధైర్యం కలిగించాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబసభ్యులకు అన్ని విధాలా తమ సహకారం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

# కార్పొరేట్ల కోసమే కార్గో ఎయిర్‌పోర్ట్



**మందస, డిసెంబర్ 5(వార్త):** కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కార్గో ఎయిర్‌పోర్ట్‌ను ఉద్దానంలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు ఆరోపించారు. గురువారం ఆయన మందస మండలంలోని మీలగంగువాడలో స్థానిక భూ పరిరక్షణ కమిటీ నాయకుడు కొమర వాసు, గ్రామస్తులతో కలసి 'అభివృద్ధి పేరుతో చేస్తున్న విధ్వంసాన్ని ప్రతిఘటించండి' అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని ఉద్దానం ప్రాంతంలో ఎవరి ప్రయోజనాలకు కార్గో ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. ఉద్యాన వనాలను ధ్వంసం చేస్తూ రైతులకు మత్స్యకారులకు నిలువు నీడ లేకుండా చేస్తున్న కార్గో ఎయిర్‌పోర్ట్‌ను వ్యతిరేకించండని, ఉద్దానాన్ని కాపాడుకుందాం అంటూ పిలుపునిచ్చారు. బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కొరకు వస్తున్న కార్గో ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి అని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఉద్దానం ప్రాధాన్యత, ఇక్కడ పంటలు రైతాంగ, మత్స్యకారుల సమస్యలపైన పాలకులకు దృష్టి లేదని ఆయన మండిపడ్డారు. రైతులకు జీవనాధారమైన పంట భూములు తీసుకొని ఉపాధి ఏం కల్పిస్తారని, సుమారు 1400 ఎకరాల భూ సేకరణ ఎందుకు అవసరమన్నారు. పోర్టు వెనక ఎవరు ప్రయోజనాలు ఉన్నాయి.. కార్గో విమానాశ్రయం అంటే సరుకు రవాణా కొరకు నిర్మిస్తున్నారు.. ఈ ప్రాంతంలో పండే వ్యవసాయ ఉత్పత్తులకు జాతీయ రహదారి రైల్వేస్టేషన్ పక్కనే ఉందన్నారు. పోర్టు కూడా పక్కనే కడుతున్నారని, రైతులకు వ్యవసాయ అను బంధ పరిశ్రమలు ఏమైనా తెస్తున్నారా అని ప్రశ్నించారు. కాకరపల్లి, సోంపేటల్లో ప్రజలు తమ భూములను కాపాడుకున్నారన్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం అభివృద్ధి పేరుతో చేస్తున్న విధ్వంసాన్ని ప్రతిఘటించండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా కన్వీనర్ జుత్తు వీరస్వామి, వంకల పాపయ్య, రాంపురం పంచాయతీ సర్పంచ్ పొట్టి ధర్మారావు, డా.వై.యస్.ఆర్.ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, పొట్టి ఎర్రయ్య, దున్న రామారావు, గుంటు లోకనాథం, దున్న సురేష్, చిత్త గున్నయ్య, మైలపల్లి షేకరం, రత్నాల చలపతి, దున్న చంటి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి



**మందస, డిసెంబర్ 5(వార్త):** కేంద్ర ప్రభుత్వం వినాశకార విధానాలతో ఆదివాసీ హక్కులపై దాడి చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యవర్గసభ్యుడు కె.మోహనరావు ధ్వజమెత్తారు.

మందసలోని పార్టీ కార్యాల యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ భూములను అక్రమంగా గుంజుకొని కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నాయని విమర్శించారు. అటవీ సంపదపైన కార్పొరేట్ కంపెనీల పెత్తనం కొనసాగుతోందన్నారు. జిల్లాలో ఐటీడీఏ లేకపోవడంతో గిరిజనులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గిరిజన భూములను గిరిజనేతరులు తప్పుడు పత్రాలతో ఆక్రమించుకుంటున్నారన్నారు. గిరిజన గ్రామాల్లో కనీసం మౌలిక వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

రక్షిత మంచినీటి పథకం, స్మశాన వాటికలు, రోడ్లు, కొండ పోడు భూములకు పట్టాలు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గిరిజనులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఒక్కొక్కరికీ రూ.20వేల నుంచి రూ.30వేల వరకు బిల్లులు వస్తున్నాయన్నారు. బిల్లులు చెల్లించని వారి మీటర్లు తొలగించడం అన్యాయమని, విద్య, వైద్యం అందుబాటులో లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గిరిజన పాఠశాలల్లో పూర్తిస్థాయిలో టీచర్లు లేరని, అంగన్‌వాడీ కేంద్రాలు అన్ని గ్రామాల్లో లేక పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారన్నారు. గిరిజనులను అన్ని విధాలా ఆదుకుంటామని చెబుతున్న ప్రభుత్వం.. వారిపై అధిక విద్యుత్ చార్జీల భారం వేస్తోందని, తరతరాలుగా సాగు చేస్తున్న గిరిజనులకు నేటికీ పట్టాలు ఇవ్వకపోవడంతో వారు భూమికి దూరం అవుతున్నారన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులపై పెత్తనం చెలాయిస్తూ దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. జిల్లాలో ఉన్న అన్ని గిరిజన పంచాయతీలను 5వ షెడ్యూల్లో చేర్చి గిరిజన ప్రాంతంగా నోటిఫై చేసి1/ 70 చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆర్.ప్రకాశరావు, ఆర్.దిలీప్‌కుమార్, మట్ట ధర్మారావు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలను పరిష్కరించాలి



**మందస, డిసెంబర్ 5(వార్త):** మందస మండలంలోని గిరిజన సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుడార్సింగి పంచాయతీ సచివాలయంలో గిరిజన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సవర గురునాథ్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిపిన సమగ్ర సర్వే లో భాగంగా బుడార్సింగి పంచాయతీలోని గ్రామాల్లో అనేక సమస్యలు వెలుగు చూశాయని తెలిపారు. చాలా గ్రామాల్లో తప్ప మంచినీటి సౌకర్యం లేదని, పద్మాపురం, సవరపద్మాపురం తదితర గ్రామాల్లో ఒక వీధికి రోడ్డు ఉంటే, ఇంకో వీధికి రోడ్డు లేదన్నారు. అర్హులు ఉన్నా కూడా పింఛన్లు కొంతమందికి ఇవ్వలేదని, ప్రతీ గ్రామంలో సామాజిక భవనాలు లేవని, పెదంగోలో ప్రాథమిక పాఠశాల ఉన్నప్పటికీ వర్షం పడితే శ్లాబు లీకై వర్షం నీరు కారుతోందన్నారు. ప్రతి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయాలని కోరారు. మరికొన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాలు లేవన్నారు. గుబురు డొంకల మధ్య నుంచి చిన్న పిల్లలు అంగన్‌వాడీకి వెళ్లాల్సి వస్తోందన్నారు. తాతల కాలం నుంచి భూములు గిరిజనులు చేతుల్లో ఉన్నా, వాటికి హక్కు పత్రాలు లేవని, దీనిని ఆసరా చేసుకొని గిరిజన భూములు గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నారన్నారు. ప్రశ్నించిన, అడిగిన గిరిజనులపై దాడులు చేస్తున్నారని, మౌలిక వసతులు కూడా లేని గ్రామాల్లో అణగారిన తరగతిగా జీవిస్తున్న గిరిజనులను ఆక్రమణదారులు వంచించడం ఘోరమన్నారు. ప్రభుత్వాలు చూసీ చూడనట్లు ఉండడం శోచనీయమని, ఇప్పటికైనా సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.ధర్మారావు, ఎన్.బికారీ, సుభాష్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



## ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఎండీని కలిసిన వజ్జ

**పలాస, డిసెంబర్ 5(వార్త):** ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఎండీగా బాధ్యతలు స్వీకరించిన జి.సుధీర్‌బాబును గురువారం ఆ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మర్యాదపూర్వకంగా కలిశారు. సంస్థలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. సంస్థ అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అవి కార్యరూపం దాల్చేలా కృషి చేస్తానన్నారు.

## నేటినుంచి రెవెన్యూ సదస్సులు




**వంగర, డిసెంబర్ 5(వార్త):** గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ఈనెల 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ డి.ధర్మరాజు తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం జరిగే సదసుకు ప్రతి రెవెన్యూ అధికారితో పాటు సిబ్బంది హాజరుకావాలని ఆదేశించారు. భూముల మ్యూటేషన్‌తో పాటు పలు రకాల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులకు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. రెవెన్యూ సదస్సులను స్థానిక గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సదస్సులు విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కుక్కల దాడి..20 గొర్రె పిల్లల మృతి

**-శోకసంద్రంలో గొర్రెల పెంపకందారులు**

**పలాస, డిసెంబర్ 5(వార్త):** చిన్న నీలావతి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం 4గంటల సమయంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయి. దీంతో సుమారు 20 గొర్రె పిల్లలు మృతి చెందాయి. ఇవి పలాస మండలం పెద్ద మాకనపల్లి వాసులైన దాసరి ఆదయ్య, సాలిన కామయ్యకు చెందినవి.

## ఏసు లోక రక్షకుడు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 5(వార్త):** ఏసు లోక రక్షకుడు అని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు డీఎస్‌వీఎస్ కుమార్ అన్నారు. జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ కార్యాలయంలో గురువారం ఫ్యామిలీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని 48 చర్చిల నుంచి పాస్టర్లు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా బాపిస్టు చర్చి పాస్టర్ జాన్సన్, అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, మాచర్ల సత్యనారాయణ, వజ్రపు వెంకటేష్ పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మున్సిపల్ శాఖా మంత్రిని కలిసిన గ్రీష్మ



**వంగర, డిసెంబర్ 5(వార్త):** రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణను ఆంధ్రప్రదేశ్ మహిళా కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కావలి గ్రీష్మ గురువారం కలిశారు. విజయనగరం, నెల్లిమర్ల, బొబ్బిలి, రాజాం మున్సిపాల్టీలో జరిగే అభివృద్ధి పనులు, విడుదట్ఖుల చేయాల్సిన నిధులు గురించి చర్చించినట్లు గ్రీష్మ తెలిపారు. ఈ మున్సిపాల్టీలలో అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కోరినట్లు తెలిపారు.



## మెగా పేరెంట్స్ డే విజయవంతం చేయాలి

**వంగర, డిసెంబర్ 5(వార్త):** ఈనెల 7న జరిగే మెగా పేరెంట్స్ డేను విజయవంతం చేయాలని వంగర మండల విద్యాశాఖ అధికారి-1.పి.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాన్ని మరింత మెరుగుపరచడంతోపాటు ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల్లో విద్యార్థుల మార్కుల నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలల్లో ఎస్ఎంసీ కమిటీ, ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్వ విద్యార్థులు హాజరై ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు ముద్దాడ రమణమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి



**వంగర, డిసెంబర్ 5(వార్త):** విద్యా పరమైన సమస్యలను పరిష్కరించాలని వంగర యూటీఎఫ్ శాఖ అధ్యక్షుడు ఎం.ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన సంఘ సభ్యులతో కలిసి ఎంఈవో పి.ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. అసంబద్ధ కార్యక్రమాల అమలును తక్షణం నిలిపివేయాలని, పదో తరగతి విద్యార్థులకు సెలవుల్లో 100 రోజుల ప్రణాళిక అమలుపై పునరాలోచించాలని, అనవసర యాప్‌లు రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసే వెసులుబాటును కల్పించాలని, ఆన్‌లైన్ సమాచారం సేకరణ పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయవద్దని కోరారు. కార్య క్రమంలో వంగర యూటీఎఫ్ శాఖ గౌరవాధ్యక్షుడు ఎస్.అప్పలనాయుడు, కార్యదర్శి పి.గౌరీశంకరరావు, మండల బాధ్యులు డి.వెంకటరమణ, యూ.శ్రీనివాసరావు, ఎంవీ రమణారావు, కేవీ రమణయ్య, ఎం.లక్ష్మీనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు ఎన్.జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

## కొరికానకు ఘన స్వాగతం



**ఎల్ఎన్ పేట, డిసెంబర్ 5(వార్త):** సుడా చైర్మన్‌గా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించి, తొలిసారి ఎల్ఎన్ పేటకు విచ్చేసిన కొరికాన రవి కుమార్‌కు ఘన స్వాగతం లభించింది. తొలుత ఆయన శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డు దరిలో జరిగిన సమావే శంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శ్రీకాకుళం మీదుగా పాతపట్నం నియోజకవర్గంలోని బొర్రంపేట జంక్ష న్, ఎల్ఎన్ పేట జంక్షన్ మీదుగా మిరి యాపల్లికి చేరుకున్నారు. ఆయనతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు భారీగా బైక్‌లతో ర్యాలీగా తరలివచ్చారు. కొరి కాన దంపతులను గజమాలతో సత్క రించి, అభినందనలు తెలిపారు. కార్య క్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కూటమి నాయకు లు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

### -మరో ఇద్దరికి గాయాలు




**మెళియాపుట్టి, డిసెంబర్ 5 (వార్త):** ఓ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మెళియాపుట్టి మండలం చిన్నహంస గ్రామ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మర్రిపాడు గ్రామ పంచాయతీలోని మురికింటిభద్ర గ్రామానికి చెందిన ముగడ చామంతి, తన కుమార్తె మనీషా, తన మరిది కుమార్తె శిరీష, తన బావ కుమారుడు దట్టి సాయితో కలిసి ద్విచక్రవాహనంపై మందసలో జరిగే శుభకార్యానికి గురువారం బయలుదేరింది. చినహంస గ్రామ సమీపంలో ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తతో తొట్టె ద్విచక్ర వాహనానికి తగలడంతో అదుపు తప్పి వారందరూ రోడ్డుపై పడిపోయారు. ఇంతలో మనీషా తలపైనుంచి ట్రాక్టర్ వెళ్లిపోవడంతో ఆమె మృతి చెందగా, సాయి బలంగా రోడ్డును ఢీకొనడంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. చామంతి, శిరీష గాయాలతో బయటపడ్డారు.

వీరిరు వురిని చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలు మనీషా పలాస మండలంలో గల టెక్క లిపట్నం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. ఈ ప్రమాద సమాచారం తెలుసుకున్న పాతపట్నం సీఐ రామారావు, ఎస్సై రమేష్ బాబు సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవపంచనామా నిర్వహించి మృతదేహాలను పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# జగన్‌తో జిల్లా నేతల భేటీ





**ఇచ్ఛాపురం, డిసెంబర్ 5(వార్త):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఇచ్ఛాపురం నియోజకవర్గ పార్టీ నేతలు కలిశారు. పార్టీ సమావేశంలో భాగంగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన వారు ఆయనతో భేటీ అయ్యారు. వీరిలో ఇచ్ఛాపురం పార్టీ అధ్యక్షుడు బలివాడ ప్రకాశ్ పట్నాయక్, జడ్పీటీసీ ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి ఉన్నారు.వీరిని జగన్‌కి..జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, నియోజకవర్గ సమన్వయకర్త, జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పరిచయం చేశారు.

**సంతబొమ్మాళి:** వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మండల వైఎస్ఆర్సీపీ నాయకులు గురువారం కలిశారు. నియోజవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వీరందరూ పాల్గొన్నారు. నియోజకవర్గ సమస్యలను వైఎస్ జగన్ దృష్టికి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, భావనపాడు సర్పంచ్ బి.మోహన్ రెడ్డి తీసుకెళ్లారు.

**మందస:** మందస మండలంలోని పొత్తంగి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దల్లి జానకిరావురెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశానికి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో కలిసి వెళ్లిన దల్లికి జగన్‌ను కలిసే అవకాశం వచ్చింది. పార్టీ పునఃవైభవానికి కృషి చేయాలని జగన్ సూచించారని తెలిపారు.





# రెవెన్యూ సదస్సులకు ఏర్పాట్లు పూర్తి

### -కలెక్టర్ స్వప్నిల్ దినకర్

**శ్రీకాకుళం, డిసెంబర్ 5(వార్త):** రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు.

గురువారం ఆయన జిల్లా కలెక్టరెట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వ హణ, ఏర్పాట్లపై విలేఖరులతో మాట్లా డారు. ఈనెల 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు జరగనున్న రెవెన్యూ సదస్సులలో అర్జీదారుని గౌరవించి, ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరిస్తామని తెలిపారు.

రెవెన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా గ్రామాల్లో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఒక చక్కటి అవకాశం లభిస్తుందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో గ్రామస్థాయిలో ఉన్న సామాజిక, వ్యక్తిగత సమస్యలను పూర్తి స్థాయిలో నిబద్ధతతో క్షుణ్ణంగా పరిశీ లించి పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో అధికారులు ప్రొటోకాల్ పాటించాలని, ప్రజా ప్రతినిధులను, రైతు సంఘాల నాయకులను ఆహ్వానించాలన్నారు. గ్రామాల్లోని ప్రజలకు తహసీల్దార్ ద్వారా రెవెన్యూ సదస్సులకు ఆహ్వానం వెళ్లాలని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నేడు రాజాంలో మురళి పర్యటన



**రాజాం, డిసెంబర్ 5(వార్త):** మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శుక్రవారం రాజాంలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 నిమిషాలకు బొబ్బిలి రోడ్డులో ఉన్న మార్కెట్ యార్డ్‌లో ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశమవ్వనున్నారు. కార్యక్రమాలకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కార్యాలయ వర్గాలు తెలి పాయి.

# సిక్కోలులో ట్రాఫిక్‌పై ఎస్పీ ఆరా..!

### -విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టాలి
### - ముఖ్య కూడళ్లు, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక పరిశీలన



**శ్రీకాకుళం, డిసెంబర్ 5(వార్త):** శ్రీకాకుళంలో ట్రాఫిక్ రద్దీ, సమస్యలపై జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి గురువా రం ఆరా తీశారు. పట్టణ పరిధిలో నలువైపులా విస్తృతంగా వాహన తనిఖీ లు చేపట్టాలని సంబంధిత పోలీసు అది ,కారులకు సూచించారు. డే అండ్ నైట్, రామలక్ష్మణ, ఏడు రోడ్లు, అరసవల్లి మిల్లు కూడళ్లతో పాటు, శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పట్టణం లోకి వచ్చే, వెళ్లే వాహనాల రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీల సరళిని పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, డ్రంకెన్‌డ్రైవ్ చేపట్టి, మద్యం సేవించి వాహనాలను నడిపేవారిని, మైనర్లు, లైసెన్స్ లేని వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించిన వారిపై చట్టపరమైన జరిమానాలు విధించాలని ఆదేశించారు.

**టూ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ**

జిల్లా ఎస్పీ.. శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు వివరాలపై ఆరా తీసి, పలు ముఖ్యమైన రికార్డులు నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యను



పరిష్కరిం చాలని సూచించారు. ఆయన వెంట రూరల్ సర్కిల్ సీఐ పైడిపునాయుడు, ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఎస్సైలు హరికృష్ణ, సొంతోష్ ఉన్నారు.



## మహేంద్ర ఫైనాన్స్‌లో రక్తదాన శిబిరం



**శ్రీకాకుళం, డిసెంబర్ 5(వార్త):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహేంద్ర ఫైనాన్స్ కార్యాలయంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్‌మోహన్ రావు, మహేంద్ర ఫైనాన్స్ మేనేజర్ ఎ.బాలకృష్ణ ప్రారంభించారు. రక్తదాతలకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో జి.కృష్ణ, కె.లక్ష్మణ్. రెడ్ క్రాస్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జి.రమణ, పి.చైతన్యకుమార్, పి.సుజాత, జగదీష్, పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా పీఎంజే మనవరాలి వివాహం

**శ్రీకాకుళం, డిసెంబర్ 5(వార్త):** విశ్రాంత ఆర్డీవో పీఎంజే బాబు మనుమరాలు వివాహం గురువారం విశాఖపట్నంలోని శ్రీ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఆమదాలవలస శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ కూన రవికు మార్, జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు శింతు సుధాకర్, ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, మాజీ కౌన్సిలర్ పాండ్రంకి శంకర్, 31డివిజన్ ఇన్‌చార్జి విభూది సూరిబాబు, జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు ప్రధాన విజయరాం తదితరులు వధూవరులను శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు.



## మెగా పేరెంట్స్‌డే దేశంలోనే వినూత్నం



**వంగర, డిసెంబర్ 5(వార్త):** తల్లి దండ్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని రాష్ట్రం లోని ప్రతి పాఠశాలలో పండగలా చక్కటి ప్రణాళికతో ఘనంగా నిర్వహిం చాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమి షనర్ విజయరామరాజు వీడియో కాన్ఫరెన్స్ ఆదేశించారు. గురువారం ఆయన మధ్యాహ్నం రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేకాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయిలో ఉండడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పేరెంట్స్‌డే నిర్వహణ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సంబంధాలను మరింతగా పెంపొం దించడంతో పాటు ప్రతి పాఠశాల ప్రగతి వైపు నడవడానికి దోహదపడుతుందన్నారు. దేశంలోనే ఈ కార్యక్రమం ఒక వినూత్నమైనదన్నారు. శనివారం ఉదయం9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పది అంశాలతో చక్కటి ప్రణాళికతో నిర్వహించాలని సూచించారు. శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఆయా మహిళ సంఘాల గ్రూపులతో రుచికరంగా వండించి, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు, ఎస్ఎంసీ సభ్యులు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భోజనం చేయాలని సూచించా రు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత ఆహ్లాదకర వాతావరణంతో ఉంచాల న్నారు. ఆ రోజు విద్యార్థులు సివిల్ డ్రస్సులు కాకుండా యూనిఫామ్‌తో రావాలన్నారు. సైబర్ నేరాలు, అరెస్టులు, మాదకద్రవ్యాల నియంత్రణ, ఆన్లైన్ గేమ్స్, మోసాలు, బాల్యవివాహాలు పంటి అసాంఘిక కార్యకలాపాలపై సీనియర్ విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి పాఠశాల లో విద్యతో పాటు మానవ, నైతిక విలు వలు పెంపొందించే విధంగా విద్యార్థు లకు మార్గ నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. పూర్వ విద్యార్థులతో తమ పాఠశాలలో చిన్ననాటి అనుభవాలు మధుర జ్ఞాపకాలను భావి భారత పౌరు లకు అందించే విధంగా చూడాల న్నారు. మెగా పేరెంట్స్ డే రోజున నైతిక విలువలు పెంపొందించే విధం గా ప్రతిజ్ఞ కూడా ఉంటుందని వివ రించారు. సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వంగర మండల విద్యాశాఖ అధికారి -1. పి ప్రవీణ్ కుమార్, సీనియర్ ప్రధానోపాధ్యాయులు ఖండాపు జగదీశ్వరి, పద్మావతి, ఎం రమణమ్మ. ఎంఎస్ఎన్ మూర్తి. వంగర కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి. రోహిణి, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరయ్యారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రేపు మెగా పేరెంట్ టీచర్ సమావేశం

**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 5 (వార్త):** జిల్లాలో ఈనెల 7వ తేదీన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్ టీచర్) పండుగ వాతావరణంలో నిర్వహించడానికి సర్వం సిద్ధం అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పత్రికా సమావేశంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యతో కలసి మాట్లాడారు. పేరెంట్ టీచర్ సమావేశం ద్వారా విద్య నేర్చుకునే పిల్లలు వారి తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడమనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతీ విద్యార్థికి సమగ్ర ప్రగతి పత్రం(హెూలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డు) అందజేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఈ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో భాగస్వామి అవుతాయ న్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు అందజేస్తున్న ఆహారాన్ని ఆరోజు పిల్లల తల్లిదండ్రులకు కూడా అందజేయడం జరుగుతుందన్నారు.

# జనంలోకి.. జగన్



* జనవరి నుంచి ఇచ్ఛాపురం నుంచి శ్రీకారం * పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు రోజులు * అక్రమ కేసులకు అధైర్య పడవద్దు * ప్రతి కార్యకర్తకు పార్టీ, తాను అండగా ఉంటాం * వైసీపీ శ్రీకాకుళం నేతలతో అధ్యక్షుని సమావేశం * శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన జగన్మోహన్ రెడ్డి * జగన్ భేటీలో ధర్మానతో పాటు మరికొందరు డుమ్మా



**శ్రీకాకుళం, డిసెంబర్ 5 (వార్త):** సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, శాసనమండలి, జిల్లా పరిషత్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మండల కోఆర్డినేటర్లతో కలిపి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ దొంగ హామీలతో అధికారాన్ని చేజిక్కించుకున్న చంద్రబాబు పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వానికి ఇచ్చిన ఆరు మాసాల గడువు పూర్తయిందని, ఇకపై వారి అరాచకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తాను సన్నద్ధమయ్యానన్నారు. సంక్రాంతి అనంతరం శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులకు కలిసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వెల్లడించారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటన ఉండేటట్లు ప్రణాళిక సిద్ధమవుతుందని తెలిపారు. రాబోవు రోజులలో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ప్రశ్నిస్తే, అక్రమ కేసులు బనాయించేందుకు ఈ ప్రభుత్వ సిద్ధమవుతుందని.. అటువంటి కేసులకు భయపడాల్సిన అవసరం లేదని జగన్మోహన్ రెడ్డి జిల్లా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్తకు వైసీపీ, తాను అండగా ఉంటామని తెలిపారు.

### ధర్మాన గైర్హాజరు

మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి బుధ, గురువారాల్లో శ్రీకాకుళం జిల్లా వైసీపీ నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 4న జిల్లా పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జిలతో సమావేశం కాగా, 5న ఎంపీపీలు, జడ్పీటీసీలతో సమావేశమయ్యారు. ఈ కార్య క్రమాలకు మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావుతో పాటు ఆయన కేడర్, అలాగే మరికొందరు డుమ్మా కొట్టారు. దీనిపై వైసీపీలో రకరకాలుగా ప్రచారం సాగుతోంది. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, విశ్వసరాయి కళావతి, గొర్లె కిరణ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ పేరాడ తిలక్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతితో పాటు వైసీపా నాయకులు పాల్గొన్నారు.



# 'ఫస్ట్' క్లాస్ సమాధానాలు

* పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పౌర విమానయాన శాఖపై ప్రశ్నోత్తరాలు * కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి సమాధానాలపై స్పీకర్ ప్రశంసలు * సూటిగా, సుత్తి లేకుండా సమాధానాలు ఇస్తున్నారంటూ అభినందన * తొలి వరుసలో కూర్చుని, తొలిసారి క్వశ్చన్ అవర్‌ను ఎదుర్కొన్న మంత్రి

**శ్రీకాకుళం, డిసెంబర్ 5 (వార్త):** కేంద్ర పౌర విమానయాన శాఖపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా గురువారం జరిగిన ప్రశ్నోత్త రాలలో ఆసక్తికర ఘటనలు చోటు చేసుకున్నాయి. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇస్తున్న సమాధానా లకు ప్రతిపక్ష ఎంపీలతో పాటు సభాపతి ఓం బిర్లా సైతం ప్రశంసలు కురిపించారు. సూటిగా, సుత్తి లేకుండా జవాబులు చెబుతున్నారంటూ అభినందిం చారు. పార్లమెంటు తొలి వరుసలో రామ్మోహన్ నాయుడుకి సీటు కేటాయించిన అనంతరం తన శాఖకు సంబంధించి ప్రశ్నోత్తరాలను ఎదుర్కోవడం ఇదే తొలిసారి. కటక్ ఎంపీ బతృహరి మెహతాబ్ తొలి ప్రశ్న వేశారు. రెండో ప్రపంచ యుద్ధం సమ యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో సైనిక అవస రాల నిమిత్తం నిర్మించిన ఎయిర్ పోర్టులను సద్విని యోగించే విషయంపై ప్రశ్నించారు. దీనిపై స్పందిం చిన కేంద్ర మంత్రి.. కటక్ సమీపంలోని చార్ బటియా ఎయిర్ పోర్టును విమాన పరిశోధన నిమిత్తం వినియోగిస్తున్నామని తెలియజేశారు. దీనిని విమాన సర్వీసులకు వినియోగించేందుకు తమ వద్ద ఎటువంటి ప్రణాళికలు లేవని స్పష్టంచేశారు. దేశంలో 2014 నాటికి 74 ఎయిర్ పోర్టులు మాత్రమే ఉం డగా.. గత 10 ఏళ్లలో దీనిని 157కి పెంచడం ఆనం దంగా ఉందన్నారు. అలాగే నవంబర్ 1న దేశంలో ఒకే రోజు 5 లక్షల మంది విమానాల్లో రాకపోకలు చేసేలా సేవలు విస్తృతం చేయడం ప్రతి భారతీయు డికీ గర్వకారణమని తెలిపారు. మరిన్ని విమానా శ్రయాలు నిర్మించడం, మరింత మందికి సేవలు అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాలీ(రాజస్తాన్) ఎంపీ పీపీ చౌధరి మాట్లాడుతూ... పాలీ పార్లమెంటు నియోజకవర్గంలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో... దీనికి సమీపంలో విమానయాన సేవల విస్తరణపై వివరణ కావాలని కోరారు. దీనిపై పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ఉడాన్ పథకంలో ఇప్పటికే పాలీ ఎయిర్ స్ట్రిప్‌ను గుర్తించామని, దీని అభివృద్ధి, విమాన సేవలపై నిరంతరం పురోగతి, సమీక్ష కొనసాగుతుందని తెలిపారు. విమానయాన రంగం దేశ అభివృద్ధికి చిహ్నమని అభివర్ణించారు. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా జోక్యం కల్పించుకుని... సమాధానం చిన్నగా ఉన్న, సూటిగా, స్పష్టంగా ఉందని ప్రసంశించారు. తరీఖ్ అన్వర్, కథియార్(బీహార్) ఎంపీ మాట్లాడుతూ... కథియార్‌ను ఆర్సీఎస్ (ఉడాన్) పథకంలో చేర్చినా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదని, దీనిపై నివేదిక కావాలని కోరగా... దీనిపై మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానం చెప్పేలోగానే స్పీకర్ స్పందించారు. ఎవరు ఏం ప్రశ్న వేసినా దానికి సమాధానం ఇచ్చేందుకు మంత్రి సిద్ధంగా ఉన్నారని చిరునవ్వులు పూయించారు.

### నొప్పించక... తానొవ్వక...

ఆజాద్ కీర్తిఝా, దుర్గాపూర్(పశ్చిమ బెంగాల్) తన నియోజకవర్గ పరిధిలోని దుర్గాపూర్ ఎయిర్ పోర్టు నుంచి మరిన్ని సేవలు అందించేలా చూడాలని మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకు రాగా... ఇప్పటికే ఢిల్లీ, ముంబై, కలకత్తా, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు సేవలు అందిస్తున్నామని, రానున్న రోజుల్లో వీటిని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. రాజీవ్ ప్రతాప్ రూఢీ, సారన్(బీహార్), 13 కోట్ల మంది ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణంపై ఉన్న ప్రతిపాదనలు తెలియజేయాలని కోరారు. దీనిపై మంత్రి సమాధానమిస్తూ.. తమ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యమైన బీహార్ అభివృద్ధిలో విమానయాన శాఖ తరఫున మరింత సహకారం అందిస్తామని వెల్లడించారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు సంబంధించి స్థలం కేటాయింపుపై ప్రభుత్వం నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని వివరించారు. దీనిపై మరోసారి స్పీకర్ మాట్లాడుతూ విమానాలు, విమనాశ్రయాల ప్రగతి, ప్రతిపాదనలు దేశ అభివృద్ధి, వికాసానికి సంకేతమని ప్రకటించారు. తృణముల్ కాంగ్రెస్‌కి చెందిన డుండుం (పశ్చిమ బెంగాల్) ఎంపీ సాగత్ రాయ్ మాట్లాడుతూ... దేశంలోని 6 విమానాశ్రయాలను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇవ్వడంలో అనుమానాలు వ్యక్తం చేశారు. అదానీ వ్యవహారంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేయగా... దీనిపై నొప్పించక... తానొవ్వక అనే రీతిలో మంత్రి రామ్మోహన్ నాయుడు చాలా చాకచక్యంగా సమాధానమిచ్చారు. కేటాయింపులు పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగానే జరిగాయని, ఇందులోని సిబ్బంది ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిధిలోనే పని చేస్తారని, ప్రయాణికుల భద్రత విషయంలో ఎటువంటి అనుమానాలకు తావు లేదని స్పష్టంచేశారు.

## రహదారి పనులకు ప్రతిపాదనలు చేయండి

* స్పోర్ట్స్ స్కూల్‌కు డీపీఆర్ పంపించండి
* గిరిజన సంక్షేమ అధికారులకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 5 (వార్త):** రహదారి పనులకు ప్రతిపాదనలు తక్షణమే పంపాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐటిడిఎ అధికారులను ఆదేశించారు. ఐటిడిఎ సంక్షేమం, అభివృద్ధి పథకాలపై అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఆయన సమీక్షించారు. ఐటిడిఎ పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. గ్రామాలకు రహదారులు కనెక్షన్ లేని గ్రామాలు ఎన్ని ఉన్నాయని ఆయన అడుగగా 114 ఉన్నాయని ఇందులో ఆరు పూర్తి అయినట్లు ఈఈ రమా దేవి వివరించారు. మిగిలిన రహదారులకు నిధుల కొరత ఉందని ఈఈ చెప్పగా అందుబాటులో ఏ ఏ నిధులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. మంచి కాంట్రాక్టర్ ను చూడాలని ఆదేశించారు. బిటి రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు పై సమీక్షిస్తూ రహదారులు సమస్యలు పై తెలియజేయాలని ఎపిఓను ఆదేశించారు. రెండు వంతెనలకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపగా ఇంకా మంజూరు కాలేదని ఎపిఓ చెప్పగా, ఇలాంటి సమస్యలు ఉంటే తెలియజేస్తే మంత్రి దృష్టికి తీసుకువెళతానన్నారు. స్కూల్ భవనాలకు మరమ్మతులు చేయాల్సి ఉందని ఎపిఓ చెప్పగా ఎంత అవసరం అవుతుందని అడుగగా 71 లక్షలు రూపాయలు అవసరమవుతుందని ఎపిఓ వివరించారు. టెక్కలి మండలంలో స్కూల్ బిల్డింగ్ మధ్యలో నిర్మాణం ఆగిపోయినట్లు చెప్పగా ప్రతిపాదనలు పంపిస్తే సిఎస్ఆర్ గ్రాంట్ నుండి నిదులు మంజూరు చేస్తామన్నారు. సిసిడిపిలో పనులు పైనా సమీక్షించారు. పనులన్నీ ప్రారంభిచడమైనదని ఈఈ చెప్పారు. పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమంలో విద్యకు సంబంధించి మొత్తం స్కూల్స్ ఎన్ని ఉన్నాయని కలెక్టర్ అడుగగా 147 ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులు సంఖ్య, టీచర్ల సమస్యలపై ఆయన అడిగి తెలుసుకున్నారు. హాఫియర్లీ ఎగ్జామినేషన్స్ ప్రోగ్రెస్ అడిగి తెలుసుకొని ఫెయిల్ అయిన విద్యార్థులు పై దృష్టి సారించి సబ్జెక్టు పెంచాలని ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ కు సంబంధించి ఎక్కడెక్కడ ఏఏ ఐటమ్స్ పెడతారు, తదితర వివరాలతో డిపిఆర్ పంపాలన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలకు మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ చెప్పారు. సికెసెల్ ఎనీమియాపై కలెక్టర్ వివరాలను మెడికల్ అండ్ హెల్త్ నుండి అదనపు డిఎంహెచ్ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఆంబులెన్స్ ఐటిడిఎలో అవసరం, మెంటెనెన్స్ పై పిఓ కలెక్టర్ కు వివరించారు. పిహెచ్ సీ, మందులు, తదితర వాటిపై కలెక్టర్ కు పిఓ వివరించారు. మందస లో పిఓ క్యాంపు కార్యాలయం మరమ్మతులు కోసం అడుగగా పాతపట్నం లో తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. జల్ జీవన్ మిషన్, పిఎం జమ్మాన్, తదితర వాటిపై పిఓ కలెక్టర్ కు వివరించారు. స్కూల్ భవనాలకు మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. సికెల్ సెల్ ఎనీమియా గిరిజనేతరులలోనూ వస్తుందని, వారిని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటిడిఎ పిఓ యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొనగా సమావేశంలో ఎపిఓ జి.చినబాబు, డిడి ఎం. అన్నాదొర, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ రమా దేవి, డిఈఓ తిరుమల చైతన్య, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, ఎటిడబ్ల్యూఓలు ఎం. శ్రీనివాసరావు, ఆర్. కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌కు పూర్వవైభవం వచ్చేనా?

**ఆమదాలవలస, డిసెంబర్ 5 (వార్త):** దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో ఆమదాలవలస పేరు చెబితే ముందుగా గుర్తుకు వచ్చేది వెయిట్ లిఫ్టింగ్. అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందిన కరణం మల్లేశ్వరి, పూజారి శైలజ వంటి వెయిట్ లిఫ్టర్లు ఎంతో మంది ప్రపంచ స్థాయిలో ఆమదాలవలస పేరును చరిత్ర పుటల్లోకి ఎక్కించి మన దేశ ఖ్యాతిని నిలబెట్టారు. ఇదే విధంగా నేడు కూడా చాలా మంది వెయిట్ లిఫ్టర్లు తమ ప్రతిభను చూపేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ వారికి ప్రోత్సహించేందుకు నాయకులు గాని, అధికారులు గాని ముందుకు రావడం లేదు. దీంతో వెయిట్ లిఫ్టింగ్ కళకు పూర్వ వైభవం వస్తుందా.. లేదా అని క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎంతో మంది వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు ఇచ్చిన పట్టణంలోని మారుతీ వ్యాయమ మండలి సరైన నిర్వహణ లేక శిథిలమౌతుంది. అంతర్జాతీయ స్థాయిలో మన దేశానికి గర్వకారణంగా నిలిచిన ఆమదాలవలస పట్టణంలో మరల వెయిట్ లిఫ్టింగ్‌కు పూర్వ వైభవం రావాలని క్రీడాకారులు కోరుకుంటున్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Working Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546